
"ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయ
ములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పు
కొనును" రోమా (10:10)

మీరు చిన్న!పిల్లలవలె యేసు క్రీస్తును మన హృదయము
లో అంగీకరించువారమైతిమా మనకు రక్షణ కలుగును.
ఈలాగు మనము నిత్యత్వముకొరకు ఆయనయందు విశ్వాస
ముంచుదుము. కాగా మన గుండె కడసారి కొట్టుకొనగానే
మనము పరలోకములో ఉందుము

# నీ గుండె కడసారిగా కొట్టుకొనుట పూర్తియైనప్పుడు—



### ప్రార్థన

పరమందున్న తండ్రీ, ఈ కరపత్రమును చదువువారి హృద
యమును పరీక్షించుము. వారు రక్షణ పొందనియెడల దీన
మనస్సుతో తాము పాపులమని నీ యెదుట ఒప్పుకొని తమ
పాపమును ఒప్పుకొని యేసు క్రీస్తును తమ హృదయములో
అంగీకరించుకొననిమ్ము. ఆమెన్.

### పాపుల ప్రార్థన

దేవా, పాపినైన నన్ను కరుణించి నా హృదయములోనికి
వచ్చి నన్ను రక్షించుము. ఆమెన్.

సూచన : దయుచేసి మీ తీర్మానమును స్పష్టముగా
వ్రాసి మాకు పంపండి.

Telugu

"ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయ
ములో విశ్వసించును. రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పు
కొనును" రోమా (10:10)

మీరు చిన్న!పిల్లలవలె యేసు క్రీస్తును మన హృదయము
లో అంగీకరించువారమైతిమా మనకు రక్షణ కలుగును.
ఈలాగు మనము నిత్యత్వముకొరకు ఆయనయందు విశ్వాస
ముంచుదుము. కాగా మన గుండె కడసారి కొట్టుకొనగానే
మనము పరలోకములో ఉందుము

నీ గుండె కడసారిగా కొట్టుకొనుట పూర్తియైనప్పుడు—



ప్రార్థన

పరమందున్న తండ్రీ, ఈ కరపత్రమును చదువువారి హృద
యమును పరీక్షించుము. వారు రక్షణ పొందనియెడల దీన
మనస్సుతో తాము పాపులమని నీ యెదుట ఒప్పుకొని తమ
పాపమును ఒప్పుకొని యేసు క్రీస్తును తమ హృదయములో
అంగీకరించుకొననిమ్ము. ఆమెన్.

పాపుల ప్రార్థన

దేవా, పాపినైన నన్ను కరుణించి నా హృదయములోనికి
వచ్చి నన్ను రక్షించుము. ఆమెన్.

సూచన : దయుచేసి మీ తీర్మానమును స్పష్టముగా
వ్రాసి మాకు పంపండి.

Telugu

**నీవు నరకమునకు వెళ్ళుదువా లేక పరలోకమునకు వెళ్ళుదువా ?**

✱ ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా—నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు (రోమా 3:10)

నీ గుండె కొట్టుకొనుట తీక్ష్ణమైనప్పుడు నీ ప్రాణమును రక్షించుమని నీవు వైద్యులను వేడుకొందువు. అలాగుననే మన అంతర్యమును, మనము చేయునదంతటిని పరీక్షించు చున్న దేవునికి మన దుష్టత్వములను క్షమించుమని వేడు కొనవలసినదెంతో అవశ్యకము.

✱ "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23)

ఈ వాక్య ప్రకారము అందరును పాపులైయున్నారని మనము గ్రహించుచున్నాము.

✱ ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12)

మనమందరమును ఒక దినము చనిపోదుము. కనుక యిప్పుడు మన విషయమై జాగ్రత్త కలిగియుందము. ఎందు కనగా కడపటి ఒకే ఒక సారి గుండెకొట్టుకొనుట మనకు మిగిలియుండవచ్చును.

✱ "ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు క్రీస్తునందు నిత్యజీవము" (రోమా 6:23)

మనము పనిచేసినందుకు జీతము పొందునట్లు మన పాపసంబంధమైన మరణమును పొందవలసినవారమై యున్నాము. మన పనికి ఆ నాటి జీతము ఆ వారపు జీతము ఆ నెల జీతము మనకు దొరుకునట్లు మన పాపసంబంధమైన మరణము ఈ దినమో ఈ వారమో ఈ నెలలోనో దొరక వచ్చును.

✱ "అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6:23)

మనము ఆయన కృపావరమును అంగీకరించువారమైతే అనగా ఆయనను వేడుకొని నిత్యజీవమును పొందువారమైతే మన గుండె కడసారిగా' కొట్టుకొనినక్షణమందే మనము పర లోకములో (స్వర్గములో) ఉందుము.

✱ "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచు చున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8)

దేవుడు మనలను పాపమునుండి రక్షించుటకై తన ప్రాణమునే ఇచ్చునంతగా మనలను ప్రేమించెను. ఎందు కనగా మనలో ఒకడును నరకమునకు వెళ్ళుట ఆయన చిత్తము కాదు.

✱ "అదేమనగా—యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయ మందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు (రోమా 10:9)

యేసు క్రీస్తు దేవుని కుమారుడనియు ఆయన మన పాప పరిహారార్థమై మృతిబొంది మూడవ దినమున లేచెననియు మీరు హృదయపూర్వకముగా నమ్మినయెడల మీ గుండె కడసారి కొట్టుకొనినవెంటనే మీరు పరలోకమందుందురు.

**నీవు నరకమునకు వెళ్ళుదువా లేక పరలోకమునకు వెళ్ళుదువా ?**

✱ ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా—నీతిమంతుడు లేడు, ఒక్కడును లేడు (రోమా 3:10)

నీ గుండె కొట్టుకొనుట తీక్ష్ణమైనప్పుడు నీ ప్రాణమును రక్షించుమని నీవు వైద్యులను వేడుకొందువు. అలాగుననే మన అంతర్యమును, మనము చేయునదంతటిని పరీక్షించు చున్న దేవునికి మన దుష్టత్వములను క్షమించుమని వేడు కొనవలసినదెంతో అవశ్యకము.

✱ "ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23)

ఈ వాక్య ప్రకారము అందరును పాపులైయున్నారని మనము గ్రహించుచున్నాము.

✱ ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను" (రోమా 5:12)

మనమందరమును ఒక దినము చనిపోదుము. కనుక యిప్పుడు మన విషయమై జాగ్రత్త కలిగియుందము. ఎందు కనగా కడపటి ఒకే ఒక సారి గుండెకొట్టుకొనుట మనకు మిగిలియుండవచ్చును.

✱ "ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసు క్రీస్తునందు నిత్యజీవము" (రోమా 6:23)

మనము పనిచేసినందుకు జీతము పొందునట్లు మన పాపసంబంధమైన మరణమును పొందవలసినవారమై యున్నాము. మన పనికి ఆ నాటి జీతము ఆ వారపు జీతము ఆ నెల జీతము మనకు దొరుకునట్లు మన పాపసంబంధమైన మరణము ఈ దినమో ఈ వారమో ఈ నెలలోనో దొరక వచ్చును.

✱ "అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" (రోమా 6:23)

మనము ఆయన కృపావరమును అంగీకరించువారమైతే అనగా ఆయనను వేడుకొని నిత్యజీవమును పొందువారమైతే మన గుండె కడసారిగా' కొట్టుకొనినక్షణమందే మనము పర లోకములో (స్వర్గములో) ఉందుము.

✱ "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచు చున్నాడు. ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8)

దేవుడు మనలను పాపమునుండి రక్షించుటకై తన ప్రాణమునే ఇచ్చునంతగా మనలను ప్రేమించెను. ఎందు కనగా మనలో ఒకడును నరకమునకు వెళ్ళుట ఆయన చిత్తము కాదు.

✱ "అదేమనగా—యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయ మందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు (రోమా 10:9)

యేసు క్రీస్తు దేవుని కుమారుడనియు ఆయన మన పాప పరిహారార్థమై మృతిబొంది మూడవ దినమున లేచెననియు మీరు హృదయపూర్వకముగా నమ్మినయెడల మీ గుండె కడసారి కొట్టుకొనినవెంటనే మీరు పరలోకమందుందురు.